SK1 one NEWS HD

www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 190 | పేజీలు : 04, వెల రూ. 2 రూ/ | మంగళవారం 20-10-2026

బాబూ.. ఇది ప్రజాస్వామ్యం!

రాజకీయ దౌర్జన్యం కాదు!



❖ఆంధ్రప్రదేశ్‌లో ఇందుకు భిన్నంగా జరిగితే ఆశ్చర్యపోవాలి. స్థానిక సంస్థల ఎన్నికలలో ఎలాగైనా గెలవాలని,ప్రత్యర్థి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు నామినేషన్‌లు వేయకుండా చేయాలని, అధికార తెలుగుదేశం పార్టీ తన గుండాలను రంగంలో దించింది.

❖ఏపీ ప్రతిష్టను పణంగా పెట్టి మరీ ప్రభుత్వపక్షమే అరాచకాలకు దిగింది. వారు ఏకంగా వైఎస్సార్‌సీపీ లోక్‌సభ సభ్యుడు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిపై హత్యాయత్నానికి తెగబడ్డారంటే ఈ ఎన్నికలు ఎలా జరగబోతున్నాయో అర్థం అవుతూనే ఉంది.

ఆంధ్రప్రదేశ్‌లో ఇందుకు భిన్నంగా జరిగితే ఆశ్చర్యపోవాలి. స్థానిక సంస్థల ఎన్నికలలో ఎలాగైనా గెలవాలని, మిగతా 2లో

- ఉండవల్లిలో చంద్రబాబు మీడియా సమావేశం
- స్థానిక ఎన్నికల నేపథ్యంలో ప్రత్యర్థి పార్టీపై చంద్రబాబు విమర్శలు
- మెగా డీఎస్సీని అడ్డుకోవాలని పందల సార్లు కోర్టుకెళ్లారని ఆగ్రహం
- 55 సేవలపై ప్రజల అభిప్రాయం తీసుకుని జవాబుదారీతనం పెంచామని వెల్లడి
- విధ్వంసంతో దెబ్బతిన్న ఏపీ బ్రాండ్‌ను పునరుద్ధరించామని ఉద్ఘాటన
- దావూద్ ఇబ్రహీంలా బెంగళూరు నుంచి అరాచకాలు నడిపిస్తున్నారని ఆరోపణ
- గత స్థానిక ఎన్నికల్లో బలవంతపు ఏకగ్రీవాలు, దౌర్జన్యాలపై తీవ్ర విమర్శలు
- హింసా రాజకీయాలతో రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదన
- నేరస్థులపై కఠిన చర్యలు తప్పవని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పిలుపు
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యర్థి పార్టీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

దావూద్ ఇబ్రహీం ఎక్కడో ఉండి నేరసామ్రాజ్యం నడిపిస్తుంటాడు..

ఇతడు కూడా అంతే!

రోడ్డు వేస్తే ట్రాక్టర్ తో దున్నేశారు.. ఇదేం పైశాచిక ఆనందం



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యర్థి పార్టీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తమ ప్రభుత్వం వేసిన రోడ్డును కొందరు ట్రాక్టర్‌తో దున్నేశారని, ఇది వారి పైశాచిక ఆనందానికి, ఉన్మాదానికి నిదర్శనమని తీవ్రంగా మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఉండవల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగతా 2లో

అల్లూరి ఏజెన్సీలో 50 నుంచి 60

శాతం స్థానాల్లో పోటీ చేస్తాం



- అరకులో జరిగిన జనసేన పార్టీ సమావేశంలో నాగబాబు కీలక వ్యాఖ్యలు
- గిరిజన సమస్యల పరిష్కారంపై పవన్ కల్యాణ్ ప్రత్యేక దృష్టి సారించారన్న ఎమ్మెల్సీ
- పొత్తుల చర్చల నేపథ్యంలో నాగబాబు వ్యాఖ్యలకు రాజకీయ ప్రాధాన్యం

జనసేన పార్టీ ఎమ్మెల్సీ, ఏపీ గ్రీన్ సొసైటీ చైర్మన్ కొణిదెల నాగబాబు రాబోయే ఎన్నికల సీట్లపై కీలక వ్యాఖ్యలు చేశారు. అల్లూరి ఏజెన్సీ ప్రాంతంలోని దాదాపు మిగతా 2లో

దేశ ఆర్థిక పునాదులు బలంగా ఉన్నాయి

- స్టాక్ మార్కెట్ పతనంపై నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు.. 2027లో ఆ ముప్పు పొంచి ఉందని హెచ్చరిక!
- భారత మార్కెట్ బలహీనతకు సులభమైన నిధుల ఉపసంహరణ కూడా కారణమన్న నిర్మల
- 2027లో విదేశీ పెట్టుబడుల తరలింపు పెద్ద సవాలుగా మారే అవకాశం



పెట్టుబడిదారులు తమ షేర్లను సులభంగా విక్రయించి డబ్బులు వెనక్కి తీసుకుంటుండటం కూడా స్టాక్ మార్కెట్ బలహీనపడటానికి ఒక కారణమని మిగతా 2లో

మోదీ ప్లాన్..షా ఆచరణ..జ్ఞానేశ్ అమలు

- ప్రధాని మోదీ తెరవెనుక ఉంటూ ఓట్ల చోరీ కుట్రకు పథక రచన చేస్తే, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆచరించారని, దానిని సీఈసీ జ్ఞానేశ్ అమల్లో పెట్టారని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు
- ఓట్ చోరీకి పాల్పడిన ఈ ముగ్గురు చట్టం ముందు దోషులుగా నిలబడి తగు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.



మార్గోవా: ప్రధాని మోదీ తెరవెనుక ఉంటూ ఓట్ల చోరీ కుట్రకు పథక రచన చేస్తే, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆచరించారని, దానిని సీఈసీ జ్ఞానేశ్ అమల్లో పెట్టారని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఓట్ చోరీకి పాల్పడిన ఈ ముగ్గురు చట్టం ముందు మిగతా 2లో

గాంధీ, నెహ్రూ, యాదవ్‌ల

నాయకత్వం మాకొద్దు



❄ముస్లింలు ఎవరికీ బానిసలు కాదన్న ఒవైసీ

❄ఓటు బ్యాంకుగా ముస్లింలు మిగిలిపోవద్దని వ్యాఖ్య

❄సొంత నాయకత్వాన్ని నిర్మించుకోవాలని పిలుపు

❄ముస్లిం సమాజానికి ఇకపై గాంధీ, నెహ్రూ లేదా యాదవ్ కుటుంబాల నాయకత్వం అవసరం లేదని, సమాజంలో నుంచే సొంతంగా నాయకులు ఎదగాలని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ అన్నారు.

ముస్లిం సమాజానికి ఇకపై గాంధీ, నెహ్రూ లేదా యాదవ్ కుటుంబాల నాయకత్వం అవసరం లేదని, సమాజంలో నుంచే సొంతంగా నాయకులు ఎదగాలని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని రాంపూర్‌లో జరిగిన ఓ బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

ఫ్యూచర్‌సిటీ పోలీస్ కమిషనరేట్ కార్యాలయాన్ని

ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

ఎన్ఐయుఎం క్యాంపస్ నిర్మాణానికి శంకుస్థాపన

- తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టులో మరో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది.
- ఫ్యూచర్ సిటీ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది.
- అందులో భాగంగా ఇబ్రహీంపట్నంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ప్రారంభించారు.
- ఈ కార్యక్రమంలో DGP సీవీ ఆనంద్, ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషితో పాటు పలువురు ఉన్నతాధికారులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.
- ఫ్యూచర్ సిటీ భవిష్యత్ అవసరాలు, పారిశ్రామిక, నివాస ప్రాంతాల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ కొత్త కమిషనరేట్‌ను తీర్చిదిద్దినట్లు ని అధికారులు వెల్లడించారు.



తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టులో మరో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. ఫ్యూచర్ సిటీ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది.అందులో భాగంగా ఇబ్రహీంపట్నంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ణ+ూ సీవీ ఆనంద్, ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషితో పాటు పలువురు ఉన్నతాధికారులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఫ్యూచర్ సిటీ భవిష్యత్ అవసరాలు, పారిశ్రామిక, నివాస ప్రాంతాల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ కొత్త కమిషనరేట్‌ను తీర్చిదిద్దినట్లు అధికారులు వెల్లడించారు. మిగతా 2లో

ఉండవల్లిలో మంత్రి లోకేశ్‌ను కలిసిన

మిజోరం సీఎం లాల్‌దుహోమా



❄నారా లోకేశ్‌తో మిజోరం సీఎం భేటీ.. మున్సిపల్ ఎన్నికలపై విపక్షాలకు లోకేశ్ చురకలు

❄పురపాలక ఎన్నికలకు 22,800కు పైగా నామినేషన్లు దాఖలయ్యాయన్న లోకేశ్

❄ప్రజాస్వామ్యం వర్ధిల్లుతోందని చెప్పడానికి నిదర్శనమని వ్యాఖ్య

❄ఆంధ్రప్రదేశ్ విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌తో మిజోరం ముఖ్యమంత్రి లాల్‌దుహోమా భేటీ అయ్యారు.

ఆంధ్రప్రదేశ్ విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌తో మిజోరం ముఖ్యమంత్రి లాల్‌దుహోమా భేటీ అయ్యారు. రాష్ట్రంలో పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన ఆయనకు ఉండవల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో లోకేశ్ సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా లాల్‌దుహోమాను మిగతా 2లో

రోడ్డు ధ్వంసం చేసిన వారిపై

నాన్ బెయిలబుల్ కేసు పెట్టండి..

నష్టాన్ని వారి నుంచే వసూలు చేయండి

- ప్రజాధనంతో నిర్మించిన రోడ్డును ధ్వంసం చేస్తారా?.. పవన్ కల్యాణ్ సీరియస్
- తిరుపతి జిల్లాలో కొత్తగా వేసిన రోడ్డును ధ్వంసం చేసిన ఘటన
- వైసీపీ నేత సుబ్బారెడ్డిపై నాన్ బెయిలబుల్ కేసు నమోదుకు పవన్ ఆదేశం
- నష్టాన్ని నిందితుల నుంచే వసూలు చేయాలని అధికారులకు సూచన
- ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం క్షమించరాని నేరమన్న డిప్యూటీ సీఎం
- 'పల్లె పండుగ 3.0' కింద వారం క్రితమే రోడ్డు నిర్మాణం



ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని, వారిని ఏమాత్రం ఉపేక్షించేది లేదని ఏపీ డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తిరుపతి జిల్లా, పుల్లంపేట మండలం అనంత సముద్రం-పాపక్కగారిపల్లె గ్రామాల మధ్య కొత్తగా నిర్మించిన రోడ్డును వైసీపీ నేత ధ్వంసం చేసిన ఘటనపై ఆయన తీవ్రంగా స్పందించారు. మిగతా 2లో

ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల సమస్యలను

వెంటనే పరిష్కరించాలి



కన్నెపల్లి పంప్‌హౌస్‌ను సందర్శించిన కవిత.. ప్రభుత్వానికి హెచ్చరిక

నవంబర్ చివరికల్లా కాఫర్‌డ్యామ్ నిర్మించాలని కవిత డిమాండ్

లేదంటే పంప్‌హౌస్ వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరిక

తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఈరోజు కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని కన్నెపల్లి లక్ష్మీ పంప్‌హౌస్‌ను మిగతా 2లో

ఇప్పుడు అలాంటి చర్య ఒక్కటైనా ఉందా?

తక్షణమే కేంద్ర పారా మిలటరీ బలగాలు దించాలి

తెలుగు ప్రజలకు వైఎస్ జగన్ విజయదశమి శుభాకాంక్షలు

- నామినేషన్లు వేయించలేకపోతే ని పోయేది ఎస్ఈసీ పరువే
- గతంలో చంద్రబాబుకు కరుడుగట్టిన తీవ్రవాదిలా మద్దతుదారుడైన
- నిమ్మగడ్డ ప్రసాద్ ఎస్ఈసీగా ఉన్నప్పుడే మేము ఎన్నికలు నిర్వహించాం
- అప్పుడు ఎస్వీలను, డీఎస్వీలను ఎడాపెడా బదిలీలు, సస్పెండ్ చేశారు
- మా సూచనలన్నింటికీ ఎస్ఈసీ తలూపారు.. అవి అమలు చేస్తే నిష్పాక్షికంగా వ్యవహరించినట్లు..



తాడేపల్లి: తెలుగు ప్రజలకు వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. లోక కంటకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు.. చెడుపై మంచి, దుష్ట శక్తులపై దైవ శక్తుల విజయానికి ప్రతీకగా జరుపుకునే పండగే విజయదశమని తెలిపారు. మిగతా 2లో

దేశ ఆర్థిక పునాదులు బలంగా ఉన్నాయి

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. అయితే దేశ ఆర్థిక వ్యవస్థ పునాదులు బలంగానే ఉన్నాయని స్పష్టం చేశారు. అదే సమయంలో విదేశీ పెట్టుబడులు భారీగా తరలిపోవడం 2027లో భారత్‌కు పెద్ద సవాలుగా మారవచ్చని హెచ్చరించారు.అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్), ప్రపంచ బ్యాంకు వార్షిక సమావేశాల సందర్భంగా ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. మార్కెట్‌లో నగదు లభ్యత సులభంగా ఉండటంతో పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను త్వరగా ఉపసంహరించుకుంటున్నారని ఆమె వివరించారు.ప్రస్తుత ప్రపంచ పెట్టుబడులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగం వైపు మళ్లుతున్నాయని సీతారామన్ పేర్కొన్నారు. ఏఐతో సంబంధం ఉన్న కంపెనీల్లో పెట్టుబడుల కారణంగా తైవాన్, దక్షిణ కొరియా మార్కెట్లపై పెట్టుబడిదారులు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారని వివరించారు. అమెరికా, ఏఐ రంగాల వైపు నిధులు తరలిపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు.అయితే ప్రపంచవ్యాప్తంగా ఏఐ పెట్టుబడుల ఊపు తగ్గి మార్కెట్లు పడిపోయినా భారత్‌పై దాని ప్రభావం తక్కువగా ఉండవచ్చని ఆమె అభిప్రాయపడ్డారు. భారత్‌లో ఆ తరహా పెట్టుబడులు పెద్ద ఎత్తున రాకపోవడమే ఇందుకు కారణమని తెలిపారు. అధునాతన సాంకేతిక రంగంలో భారత్ వెనుకబడలేదని, సెమీకండక్టర్ తయారీపై కూడా పెట్టుబడులు పెడుతోందని చెప్పారు.ఈ ఏడాది ఇప్పటివరకు భారత ఈక్విటీ మార్కెట్ ప్రధాన సూచీలు దాదాపు 12 శాతం పడిపోయాయి. అంతర్జాతీయ వాణిజ్య అనిశ్చితి, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందుతోంది. అయినా విదేశీ పెట్టుబడిదారులు భారత మార్కెట్ నుంచి భారీగా నిధులను వెనక్కి తీసుకుంటున్నారు.నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (ఎన్ఎస్‌డీఎల్) గణాంకాల ప్రకారం.. ఈ ఏడాది ఇప్పటివరకు విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐలు) భారత ఈక్విటీల్లో 33 బిలియన్ డాలర్లకు పైగా విలువైన షేర్లను విక్రయించారు. అక్టోబర్ 16న మాత్రం వరుసగా 15 సెషన్ల పాటు విక్రయాలు జరిపిన తర్వాత ఎఫ్ఐఐలు మళ్లీ నికర కొనుగోలుదారులుగా మారారు. ఆ రోజు సుమారు రూ.1,166 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు. మరోవైపు, దేశీయ సంస్థాగత పెట్టుబడిదారులు (డీఐఐలు) 45 సెషన్ల కొనుగోళ్ల పరంపరను ముగించి, సుమారు రూ.3,661 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు.

మోదీ ప్లాన్..షా ఆచరణ..జ్ఞానేశ్ అమలు

దోషులుగా నిలబడి తగు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ గోవాలో చేపట్టిన మూడు రోజుల గోయ్ రఖోన్ యాత్ర ముగింపు కార్యక్రమం ఆదివారం మార్గోవాలో జరిగింది. ఈ సందర్భంగా కార్యకర్తలు, నాయకులతో కలిసి రెండు కిలోమీటర్ల మేర నడిచి తర్వాత రాహుల్ మాట్లాడారు. ప్రభుత్వ కాంట్రాక్టులను కొందరు సన్నిహిత పారిశ్రామిక వేత్తలకు ధారాదత్తం చేస్తూ వారి నుంచి నిధులు దండుకుంటున్నారని కేంద్రాన్ని విమర్శించారు. 'మీరేం కంగారుపడకండి. గోవా గురించి మీరు చూసుకోండి. ఢిల్లీలో ఉండి ప్రధాని మోదీ, అమిత్ షాల విషయం మేం చూసుకుంటాం. వాళ్లకు సమయం దగ్గరపడింది'అని కార్యకర్తలతో అన్నారు. దేశంలో విద్యా వ్యవస్థ సక్రమంగా లేదని రాహుల్ ఆక్షేపించారు. లక్షలాది మంది యువతను విద్యకు దూరం చేసే వ్యవస్థ నేడు అమల్లో ఉందని విమర్శించారు. ఇది విద్యా వ్యవస్థ కాదని, బహిష్కరణ వ్యవస్థ అని తప్పుపట్టారు. ఇటీవల విద్యార్థుల బృందంతో తాను జరిపిన సంభాషణకు సంబంధించిన వీడియోను రాహుల్ గాంధీ ఆదివారం ఇన్‌స్టాగామ్‌లో పోస్టుచేశారు. డబ్బు, అధికారం లేకపోయినా, ఇంగ్లీష్ రాకపోయినా ఇప్పుడున్న వ్యవస్థ రెండో ఆలోచన లేకుండా యువతను బయటకు గెంటేస్తుందని పేర్కొన్నారు. దీనిని విద్యా వ్యవస్థ అని ఎలా పిలవాలని ప్రశ్నించారు.

గాంధీ, నెహ్రూ, యాదవ్‌ల నాయకత్వం మాకొద్దు

ముస్లింలు ఎవరికీ బానిసలు కాదని, సంప్రదాయ పార్టీలను అనుసరించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.కొంతమంది ఇప్పటికీ ఇతర పార్టీలకు మద్దతు ఇవ్వాలని సలహా ఇస్తున్నారని, వారిలో నెహ్రూ లేదా గాంధీ వంటి వారు పుట్టుకొస్తారని ఆశిస్తున్నారని ఒవైసీ విమర్శించారు. "ఇతరులకు మద్దతివ్వమని వారు చెబుతారు, కానీ మీరే నాయకులుగా మారాలని నేను చెబుతున్నాను. ఇదే వారికి, ఒవైసీకి ఉన్న తేడా" అని ఆయన అన్నారు. ఇతర వర్గాలతో సమానంగా ప్రతిభ, సామర్థ్యాలు ఉన్నప్పటికీ, ప్రధాన రాజకీయ పార్టీలు ముస్లిం యువతను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తున్నాయని, వారికి సరైన రాజకీయ వేదికను కల్పించడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ముస్లిం యువత, అణగారిన వర్గాల గొంతుకను వినిపించేందుకు, వారికి రాజకీయ వేదికను అందించేందుకే ఎంఐఎం పార్టీ పనిచేస్తోందని ఒవైసీ తెలిపారు. యువత ఇతరులపై ఆధారపడకుండా సొంతంగా, స్వతంత్రంగా తమ నాయకత్వాన్ని నిర్మించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఒవైసీ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

ఉండవల్లిలో మంత్రి లోకేశ్‌ను కలిసిన మిజోరం సీఎం లాల్‌దుహోమా

శాలువాతో సత్కరించి, ప్రత్యేక జ్ఞాపికను అందజేశారు. అనంతరం ఇరువురు నేతలు పలు కీలక అంశాలపై చర్చించుకున్నారు.ఇదిలా ఉండగా, రాష్ట్రంలో జరుగుతున్న పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి లోకేశ్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ ఎన్నికలకు రికార్డు స్థాయిలో 22,800కు పైగా నామినేషన్లు దాఖలయ్యాయని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి పార్టీ, ప్రతి వర్గం, నలుమూలల నుంచి అభ్యర్థులు ముందుకు రావడం ప్రజాస్వామ్యం వర్ధిల్లుతోందనడానికి నిదర్శనమని అన్నారు.ఒక్క ఓటు కూడా పడకముందే అక్రమాలు జరిగాయని ఆరోపించే వారు ఒక విషయం గుర్తుంచుకోవాలని లోకేశ్ హితవు పలికారు. "ఎన్నికల్లో గెలుపు క్షేత్రస్థాయిలో ఉంటుంది కానీ, పత్రికా సమావేశాల్లో కాదు. ప్రజలను ఎదుర్కోండి, ప్రజలే ఫలితాలను నిర్ణయిస్తారు" అని ఆయన స్పష్టం చేశారు. అక్టోబర్ 28న పోలింగ్, 30న ఓట్ల లెక్కింపు జరగనున్న విషయం తెలిసిందే. ఏపీవ్యాప్తంగా పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు రికార్డు స్థాయిలో 22,800కు పైగా నామినేషన్లు దాఖలయ్యాయని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఏపీలోని ప్రతి పార్టీ, ప్రతి వర్గం, నలుమూలల నుంచి అభ్యర్థులు ఈ ఎన్నిక కోసం ముందుకు వచ్చారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్యం సజీవంగా, వర్ధిల్లుతోందని చెప్పుకొచ్చారు. ఒక్క ఓటు కూడా పడకముందే అక్రమాలు జరిగాయని ఆరోపించేవారు.. ఒక విషయం గుర్తుంచుకోవాలని అన్నారు. ఎన్నికల్లో గెలుపు క్షేత్రస్థాయిలో ఉంటుందని, పత్రికా సమావేశాల్లో కాదని.. ప్రజలను ఎదుర్కోండి, ప్రజలే ఫలితాలను నిర్ణయిస్తారని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా మంత్రి లోకేశ్ పోస్టు పెట్టారు.మంత్రి నారా లోకేశ్‌తో ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో మిజోరం ముఖ్యమంత్రి లాల్దుహోమా ఈరోజు (సోమవారం) సమావేశం అయ్యారు. తొలుత ఉండవల్లి నివాసానికి చేరుకున్న సీఎం లాల్దుహోమాకు లోకేశ్ స్వాగతం పలికారు. ఆయనను శాలువాతో సత్కరించి ప్రత్యేక జ్ఞాపికను బహూకరించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఏపీకి మిజోరం సీఎం వచ్చారు. లోకేశ్‌తో భేటీలో పలు కీలక అంశాలపై లాల్దుహోమా చర్చిస్తున్నారు.

బాబూ.. ఇది ప్రజాస్వామ్యం! రాజకీయ దౌర్జన్యం కాదు!

ప్రత్యర్థి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు నామినేషన్‌లు వేయకుండా చేయాలని, అధికార తెలుగుదేశం పార్టీ తన గుండాలను రంగంలో దించింది. ఏపీ ప్రతిష్టను పణంగా పెట్టి మరీ ప్రభుత్వపక్షమే అరాచకాలకు దిగింది. వారు ఏకంగా వైఎస్సార్‌సీపీ లోక్‌సభ సభ్యుడు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిపై హత్యాయత్నానికి తెగబడ్డారంటే ఈ ఎన్నికలు ఎలా జరగబోతున్నాయో అర్థం అవుతూనే ఉంది.రాయచోటిలో అయితే వైఎస్సార్‌సీపీ ఆఫీస్‌పై దాడి చేసి నిప్పుపెట్టారు. అక్కడ ఉన్న వాహనాలను దగ్ధం చేశారు. పులివెందులలో నామినేషన్లు వేయడానికి వచ్చిన వైఎస్సార్‌సీపీవారిపైనే లాఠీచార్జీ చేశారు. తుపాకులు పేల్చారు. పుంగనూరు మున్సిపాల్టీలో నామినేషన్ వేస్తున్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతుగా మిథున్ వెళుతున్నప్పుడు టీడీపీ రౌడీలు కర్రలు, కత్తులు, రాళ్లతో దాడి చేశారు. వైఎస్సార్‌సీపీవారి వాహనాలను ధ్వంసం చేశారు. ఈ దాడి జరిగే అవకాశం ఉందని తెలిసినా, పోలీసులు చేష్టలుడిగి ప్రేక్షకపాత్ర పోషించారంటే ఆ వ్యవస్థ ఎంతగా పతనం అయింది తెలుస్తుంది.వాహనాలను ధ్వంసం చేసి తిరగవేశారంటే ఏమనుకోవాలి. ఎన్నికల అధికారి కార్యాలయం వద్ద గందరగోళం సృష్టించబోయిన సమయంలో మాత్రం పోలీసులు గాలిలో కాల్పులు జరిపారట. ఈ మొత్తం ఉదంతాన్ని చూస్తే మిథున్ రెడ్డిపై దాడి చేయాలని ప్లాన్ చేసుకున్నట్లు కనిపిస్తుంది. దానికి పోలీసులు సహకరించారన్న ఆరోపణలు వస్తున్నాయి. మిథున్ రెడ్డి ఆధ్వర్యంలో నామినేషన్లు వేయబోతున్నారని తెలిసినా, పోలీసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోలేదంటేనే అసాంఘీక శక్తులతో కుమ్మక్కయ్యారన్న విమర్శలకు ఆస్కారం ఏర్పడింది.చంద్రబాబు, లోకేష్‌ల సూచనలతోనే టీడీపీ గూండాలు ఇలా విజృంభిస్తున్నారని మిథున్ రెడ్డి తండ్రి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆరోపించారు. టీడీపీ విపక్షంలో ఉన్నప్పుడు సరిగ్గా పుంగనూరు వద్దే ఆనాటి విపక్షనేత, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలోనే ఆ పార్టీ కార్యకర్తలనండి, గూండాలనండి అప్పుడు కూడా విధ్వంసం సృష్టించారు. టీడీపీ వారు విసిరిన రాళ్లతో పోలీసులు గాయపడ్డారు. ఒక కానిస్టేబుల్ కన్ను కూడా పోయింది. పోలీసు వాహనాన్ని సైతం ధ్వంసం చేసి నిప్పుపెట్టారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే ఆ అరాచకం చేయగలిగిన పార్టీ ఇప్పుడు అధికారంలోకి వచ్చాక ఇలాకాకుండా మరొలా ఎలా ప్రవర్తిస్తుందన్న చర్చ సహజంగానే వస్తుంది.

అల్లూరి ఏజెన్సీలో 50 నుంచి 60 శాతం స్థానాల్లో పోటీ చేస్తాం:ద

50 నుంచి 60 శాతం సీట్లలో జనసేన పోటీ చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. అరకులో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నాగబాబు, పార్టీ శ్రేణులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. జనసేన పార్టీకి అరకు ప్రాంతంతో ప్రత్యేక అనుబంధం ఉందని, గిరిజనుల సమస్యల పరిష్కారానికి తమ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంపై పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ప్రత్యేక దృష్టి సారించారని, మారుమూల ప్రాంతాల అభివృద్ధికి ఇప్పటికే కోట్లాది రూపాయలతో పవన్ పునాదులు వేశారని గుర్తుచేశారు. గిరిజనుల పురోగతికి ఇంకా ఎంతో చేయాల్సి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.ప్రస్తుతం మిత్రపక్షాల మధ్య సీట్ల సర్దుబాటుపై చర్చలు జరుగుతున్న నేపథ్యంలో, ఏజెన్సీ ప్రాంతంలోని సీట్లపై నాగబాబు చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఈ ప్రకటనతో ఏజెన్సీలో సీట్ల పంపకాలపై జనసేన తన వైఖరిని పరోక్షంగా స్పష్టం చేసినట్లుగా భావిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో అల్లూరి ఏజెన్సీ నుంచి సుమారు 50 నుంచి 60 శాతం వరకు సీట్లలో జనసేన పోటీ చేస్తుందని ఎమ్మెల్సీ నాగబాబు (ఫ్లిగ్లుఫ్లిఎఫ్ఐఎబ) స్పష్టం చేశారు. అరకులోయలో ఈరోజు (సోమవారం) జనసేన పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా నాగబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ కేడర్‌కు పలు కీలక అంశాలపై ఆయన దిశానిర్దేశం చేశారు. అరకు ప్రాంతంపై జనసేన పార్టీకి ప్రత్యేక అనుబంధం ఉందని వెల్లడించారు.గిరిజనుల కష్టాలు తీర్చేందుకు జనసేన పార్టీ కృషి చేస్తోందని నాగబాబు తెలిపారు. ఈ ఏజెన్సీపై జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కి ప్రత్యేక శ్రద్ధ ఉందని చెప్పుకొచ్చారు. మారుమూల ప్రాంతాల అభివృద్ధి కోసం పవన్ ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు.

ఫ్యూచర్‌సిటీ పోలీస్ కమిషనరేట్ కార్యాలయాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' సందర్శన:

కమిషనరేట్ ప్రారంభోత్సవం అనంతరం సీఎం రేవంత్ రెడ్డి యాచారం మండలం మంగలితండా వద్ద నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్ క్యాంపస్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని సందర్శిస్తారు. ఆ ప్రాంగణంలోనే నిర్వహించబోయే ఇన్వెస్ట్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడను న్నారు. అక్కడి నుంచి ఫ్యూచర్‌సిటీ డెవల్‌పమెంట్ అథారిటీ కార్యాలయానికి చేరుకుని పనులపై సమీక్షించనున్నట్లు తెలుస్తోంది .ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం ఫ్యూచర్ సిటీకి వెళ్లనున్నారు. మధ్యాహ్నం 3.30 గంటలకు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని ఫ్యూచర్‌సిటీ పోలీస్ కమిషనరేట్ కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. ఆ తరువాత యాచారం మండలం మంగలితండా వద్ద నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్ (ఎన్ఐయుఎం) క్యాంపస్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని సందర్శిస్తారు. ఆ ప్రాంగణంలోనే నిర్వహించబోయే ఇన్వెస్ట్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడనున్నారు. అక్కడి నుంచి ఫ్యూచర్‌సిటీ డెవల్‌పమెంట్ అథారిటీ కార్యాలయానికి చేరుకుని పనులపై సమీక్షించనున్నారుతెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో 429 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ అనుమతి ఇచ్చింది. తొలి విడతలో ప్రత్యక్ష నియామకాలకు కాంగ్రెస్ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఉస్మానియా యూనివర్సిటీలో అత్యధికంగా 252 పోస్టులను భర్తీచేయనుంది.నాదర్గుల్‌లోని ఎంవీఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు మెరుగైన చికిత్స కోసం యశోద ఆస్పత్రికి తరలించారు. కాగా.. హైదరాబాద్ శివారులోని నాదర్‌గుల్ ఎంవీఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహించిన డాండియా వేడుకల్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. విద్యుత్ దీపాలతో అలంకరించిన భారీ ఆర్చ్ ఒక్కసారిగా కూలిపోవడంతో ప్రథమ సంవత్సరం బీటెక్ విద్యార్థిని నారాయణదాసు సోనా (18) మృతి చెందగా.. మరో 14 మంది విద్యార్థులు గాయపడ్డారు. మృతురాలి సోదరి మీనా కూడా ఈ ఘటనలో గాయపడినట్లు సమాచారం.ప్రమాద నేపథ్యంలో ఎంవీఎస్ఆర్ కాలేజీ వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి.. ఘటనాస్థలికి ఎవరూ వెళ్లకుండా ఆంక్షలు విధించారు. వేడుకల నిర్వహణ బాధ్యతలను ప్రైవేట్ ఈవెంట్ మేనేజ్‌మెంట్‌కు అప్పగించినట్లు తెలుస్తోంది. భారీ ఆర్చ్ ఏర్పాటులో భద్రతా ప్రమాణాలు పాటించారా, తగిన అనుమతులు తీసుకున్నారా అనే కోణంలో ఆదిభట్ల పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటికే ఈవెంట్ నిర్వాహకుడిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం, యాజమాన్యం మరియు నిర్వాహకుల నిర్లక్ష్యంపై విచారణ కొనసాగుతోంది.సుమారు 20,000 మెగావాట్లకు చేరుకుందని, పెరుగుతున్న ఉష్ణోగ్రతల ప్రభావంతో విద్యుత్ వినియోగం భారీగా పెరిగిందని వివరించారు.గతంలో అక్టోబర్, నవంబర్ నెలల్లో చలి తీవ్రత అధికంగా ఉండేదని, అయితే ప్రస్తుతం వాతావరణ మార్పుల వల్ల పరిస్థితులు పూర్తిగా భిన్నంగా మారాయని ఆయన పేర్కొన్నారు. "ఒకప్పుడు చలి నుంచి రక్షణ పొందేందుకు ప్రయత్నించేవాళ్లం, కానీ నేడు ఎండల తీవ్రత నుంచి మనల్ని మనం కాపాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది" అని వ్యాఖ్యానించారు. వాతావరణంలో సంభవిస్తున్న ఈ అనూహ్య మార్పులే విద్యుత్, నీటి కొరతకు దారితీస్తున్నాయని అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్కరూ సహజ వనరుల విలువను గుర్తించి, వాటిని పొదుపుగా వినియోగించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్యాసంస్థల్లో విద్యార్థుల హక్కుల పరిరక్షణ, కులం, సామాజిక నేపథ్యం ఆధారంగా వివక్షను నిరోధించేలా ప్రతిపాదిత 'రోహిత్ వేముల తెలంగాణ బిల్లు' ముసాయిదాను మూడు నెలల్లో సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ప్రాథమిక ముసాయిదాను సీనియర్ సివిల్ సర్వెంట్ల కమిటీ (సీఎస్‌సీ)కి సమర్పించాలని సూచించారు. తెలంగాణ సచివాలయంలో శుక్రవారం భట్టి విక్రమార్క అధ్యక్షతన బిల్లుపై క్యాబినెట్ సబ్ కమిటీ రెండో సమావేశం జరిగింది. బిల్లు రూపకల్పన విధానం, కమిటీ ఏర్పాటు, న్యాయపరమైన అంశాలు, వివిధ వర్గాలతో సంప్రదింపులపై చర్చించారు. విద్యార్థులు, అధ్యాపకులు, న్యాయ నిపుణులు, పౌర సమాజ సంస్థలు, విద్యారంగ నిపుణుల అభిప్రాయాలను సేకరించి ముసాయిదా రూపొందించాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. బిల్లు రూపకల్పనకు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ నాయకత్వం వహించాలని, న్యాయశాఖను కమిటీలో సభ్య శాఖగా చేర్చాలని ఆదేశించారు. విద్యాశాఖ, హోంశాఖ, యూజీసీ తదితర సంస్థల భాగస్వామ్యంపైనా పరిశీలన జరపాలని చెప్పారు.

దావూద్ ఇబ్రహీం ఎక్కడో ఉండి నేరసామ్రాజ్యం నడిపిస్తుంటాడు.. ఇతడు కూడా అంతే!

"ఈరోజు టీవీలో చూశాను. మేం రోడ్లు వేస్తే, ఆ రోడ్డును ట్రాక్టర్‌తో దున్నేశారు. ఇది భరించలేక చేస్తున్నారా, లేక ఉన్మాదమో, పైశాచిక ఆనందమో నాకు అర్థం కావడం లేదు" అని చంద్రబాబు వ్యాఖ్యానించారు ఓవైపు తాము అభివృద్ధి, జవాబుదారీ పాలన అందిస్తుంటే, మరోవైపు కొందరు విధ్వంసానికే ప్రాధాన్యమిస్తున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వం 55 రకాల సేవలను అందిస్తోందని, ఆర్టీసీ బస్సులు, ఆసుపత్రులు, అన్నా క్యాంటీన్లు, రేషన్ షాపుల వరకు ప్రతి సేవపైనా ప్రజల అభిప్రాయం తీసుకుంటున్నామని తెలిపారు. ఐవీఆర్ఎస్, క్యూఆర్ కోడ్ ద్వారా ఫీడ్‌బ్యాక్ సేకరించి, అధికారుల పనితీరును సమీక్షిస్తున్నామని అన్నారు. నియోజకవర్గ స్థాయి సమావేశాల్లో అధికారుల ముందే వారి పనితీరుపై ప్రజల అభిప్రాయాలను చదివి వినిపిస్తూ, తప్పు చేస్తే సహించేది లేదని హెచ్చరిస్తున్నామని, ఇంతకంటే జవాబుదారీతనం ఎక్కడా ఉండదని స్పష్టం చేశారు.రాజకీయ విధ్వంసం కారణంగా కోల్పోయిన 'బ్రాండ్ ఏపీ'ని మళ్లీ పునరుద్ధరించి, పెట్టుబడులకు రాష్ట్రాన్ని నంబర్ వన్ గమ్యస్థానంగా తీర్చిదిద్దామని చంద్రబాబు అన్నారు. గత రెండున్నర ఏళ్లలో రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించామని, ఇవి పూర్తయితే 20 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే రెండేళ్లలో ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందించే బృహత్తర కార్యక్రమానికి నాంది పలికామని, దీనివల్ల కరవు పరిస్థితుల్లోనూ నీటి సమస్య ఉండదని చెప్పారు.మెగా డీఎస్సీ విషయంలో ప్రతిపక్షాలు వ్యవహరించిన తీరును చంద్రబాబు తీవ్రంగా తప్పుపట్టారు. "పేద పిల్లలకు ఉద్యోగాలు రాకుండా ఉండేందుకు సుమారు 200-300 సార్లు కోర్టుకు వెళ్లి అడ్డుకోవాలని చూశారు. మేం పట్టుబట్టి ఉద్యోగాలు ఇస్తే, మాపైనే ఆరోపణలు చేశారు. నిజం నిప్పు లాంటిది. దానితో ఆడుకుంటే మసైపోతారే తప్ప నిలవలేరు" అని హెచ్చరించారు. ఒకప్పుడు ఎడారిగా మారుతుందనుకున్న రాయలసీమ, నేడు తమ ప్రభుత్వ కృషితో 'రాయలసీమ రైజింగ్'గా ఎదుగుతోందని పేర్కొన్నారు. టెక్నాలజీని ఉపయోగించి ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే తమ లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు.ఎక్కడున్నాడో తెలియకుండా దావూద్ ఇబ్రహీం తన మాఫియా సామ్రాజ్యాన్ని నడిపిస్తుంటాడని, ప్రస్తుతం గొడ్డలి పార్టీ అధ్యక్షుడు కూడా అదే తరహాలో బెంగళూరులో ఉంటూ రాష్ట్రంలో అరాచకాలు సృష్టిస్తున్నాడని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విమర్శలు చేశారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే, గొడ్డలి పార్టీ మాత్రం ఇప్పటికీ వినాశనానికే పనిచేస్తోందని ఆయన విరుచుకుపడ్డారు. సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. కొలంబియాకు చెందిన డ్రగ్ లార్డ్ పాబ్లో ఎస్కోబార్ మనస్తత్వం, గొడ్డలి పార్టీ అధ్యక్షుడి మనస్తత్వం ఒకటేనని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.గత ప్రభుత్వ హయాంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు, ప్రస్తుత ఎన్నికల్లోనూ గొడ్డలి పార్టీ అరాచకాలకు పాల్పడుతోందని అన్నారు. ఈ మేరకు కొన్ని వీడియోలను సీఎం మీడియాకు ప్రదర్శించారు. గొడ్డలి పార్టీ నేరస్థులను తయారు చేసే ఫ్యాక్టరీలా మారిపోయిందని, హింస ఆ పార్టీ డీఎన్ఏలోనే ఉందని ధ్వజమెత్తారు. "గత ప్రభుత్వంలో ప్రతిపక్షంలో ఉన్న పార్టీలను నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారు. పులివెందులలో కనీసం నామినేషన్ వేయనీయని పరిస్థితి కల్పించారు. కానీ నేడు కుప్పం, పిఠాపురం, పులివెందులలో కూడా వైసీపీ సహా అన్ని పార్టీలు స్వేచ్ఛగా నామినేషన్లు వేశాయి. ఇదే ప్రజాస్వామ్యానికి, నియంతృత్వానికి ఉన్న తేడా" అని చంద్రబాబు వివరించారు.గతంలో అధికార దుర్వినియోగంతో స్థానిక ఎన్నికల్లో అడ్డగోలుగా ఏకగ్రీవాలు చేయించుకున్నారని సీఎం ఆరోపించారు. వారి హయాంలో 24 శాతం ఎంపీటీసీ, 19 శాతం జెడ్పీటీసీ స్థానాలు ఏకగ్రీవమయ్యాయని, అదే 2014లో తమ ప్రభుత్వ హయాంలో ఎంపీటీసీ ఏకగ్రీవాలు 2 శాతం, జెడ్పీటీసీలు కేవలం 0.09 శాతంగానే ఉన్నాయని గణాంకాలతో సహా వివరించారు. ప్రత్యర్థి పార్టీల అభ్యర్థుల ఇళ్లల్లో దొంగతనంగా మద్యం బాటిళ్లు పెట్టించి, వారిని అనర్హులుగా ప్రకటించేందుకు ప్రత్యేక చట్టం కూడా తెచ్చారని గుర్తుచేశారు.హింస ఏ రూపంలో ఉన్నా అభివృద్ధికి ఆటంకమని చంద్రబాబు అన్నారు. "ఫ్యాక్షనిజం కారణంగా రాయలసీమ 70 ఏళ్లు నష్టపోయింది. నక్సలిజం వల్ల ఎందరో మంచి నాయకులను కోల్పోయాం. నాడు నక్సలిజం వదిలి జనజీవన స్రవంతిలో కలవాలని మేం పిలుపునిస్తే, సీతక్క వంటి వారు రాజకీయాల్లోకి వచ్చారు. హింసను నా జీవితంలో ఎప్పుడూ ప్రోత్సహించలేదు.. నా జీవితంలోనూ హింస లేదు.. కానీ నేరస్థులను, రౌడీలను చూసి పారిపోను. వారిని అణచివేస్తే కక్ష పెట్టుకుంటారని తెలుసు, కానీ ఆ బెదిరింపులకు భయపడను" అని స్పష్టం చేశారు. వైఎస్ వివేకానంద రెడ్డిని హత్య చేసి ఆ నెపాన్ని తనపై నెట్టారని, ఇప్పుడు కూడా గొడ్డలి పార్టీ చేస్తున్న హింసకు తనను బాధ్యుణ్ణి చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు.రాబోయే 20 ఏళ్లు రాష్ట్ర భవిష్యత్తుకు అత్యంత కీలకమని, అనుభవజ్ఞుడైన రాజకీయ నాయకుడిగా ప్రజలకు వాస్తవాలు వివరించడం తన బాధ్యత అని చంద్రబాబు తెలిపారు. ప్రజాస్వామ్య పునాదులను పటిష్టం చేసేందుకు, హింసను అరికట్టేందుకు కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.సమన్వయంతో వెళ్లాలని సూచించారు. నామినేషన్లకు కూటమి నేతలు అభ్యర్థులతో కలిసి వెళ్లాలని చెప్పారు. శుక్రవారం జరిగిన ఘటనల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు.స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధనకు సమిష్టిగా కృషి చేయాలని ఆదేశించారు. ఇదిలా ఉంటే స్థాన

వెల్దుర్తి మండల జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ అభ్యర్థులను ప్రకటించిన ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు



వెల్దుర్తి, అక్టోబర్ 19 (సీమకిరణం న్యూస్): వెల్దుర్తి మండలంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ అభ్యర్థులను ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు ప్రకటించారు. పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో నిర్వహించిన సమావేశంలో అభ్యర్థుల పేర్లను వెల్లడించారు. ఈ సందర్భంగా వెల్దుర్తి జడ్పీటీసీ అభ్యర్థిగా శైలజ సుబ్బారాయుడును ఖరారు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. మండల ఎంపీపీ పదవి ఎస్సీ వర్గానికి రిజర్వ్ కావడంతో, కలుగొట్ల గ్రామానికి చెందిన తోళ్ళ మద్దిలేటిని ఎంపీపీ అభ్యర్థిగా నామినేట్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఆయన కలుగొట్ల సర్పంచ్ కుమారుడని, గ్రామాభివృద్ధిలో చురుకైన పాత్ర పోషించినట్లు పేర్కొన్నారు. అలాగే మండలంలోని ఎంపీటీసీ అభ్యర్థులుగా 1వ వార్డు నుంచి సుధాకర్ గౌడ్, 3వ వార్డు నుంచి శివ, 4వ వార్డు నుంచి మాసపోగు బజారును ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ఎంపికైన అభ్యర్థులందరికీ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి, అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు బొమ్మిరెడ్డి పల్లె సుబ్బారాయుడు, మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్ గౌడ్, బలరాం గౌడ్, బొమ్మన రమకాంత రెడ్డి, కాంత రెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కలిసికట్టుగా పనిచేసి ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలను కైవసం చేసుకుంటాం

వెల్దుర్తి 1వ ఎంపీటీసీ అభ్యర్థి జి. సుధాకర్ గౌడ్ ధీమా

వెల్దుర్తి, అక్టోబర్ 19 (సీమకిరణం న్యూస్): వెల్దుర్తి మండలంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలను కైవసం చేసుకుంటామని వెల్దుర్తి 1వ ఎంపీటీసీ అభ్యర్థి జి. సుధాకర్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ప్రజాభిమానంతో ముందుకు సాగుతూ భారీ మెజారిటీతో విజయం సాధిస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆయన, వెల్దుర్తి 1వ ఎంపీటీసీ అభ్యర్థిగా తనను (జి. సుధాకర్ గౌడ్), 4వ ఎంపీటీసీ అభ్యర్థిగా బజారన్నను, 3వ ఎంపీటీసీ స్థానానికి శివ భార్యను, జడ్పీటీసీ అభ్యర్థిగా శైలజ సుబ్బారాయుడును పార్టీ ప్రకటించినట్లు తెలిపారు. తమపై నమ్మకంతో అభ్యర్థులుగా అవకాశం కల్పించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, తమ ప్రియతమ నాయకుడు పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్‌తో పాటు పెద్దలు బొమ్మిరెడ్డిపల్లె సుబ్బారాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గత వైసీపీ పాలనలో ప్రతిపక్ష అభ్యర్థులను నామినేషన్లు కూడా వేయనీయకుండా ఇబ్బందులకు గురిచేశారని ఆయన ఆరోపించారు. అయితే ఈసారి ప్రజల మద్దతుతో ఎన్నికల బరిలోకి దిగుతున్నామని, ప్రజాభిమానాన్ని చూరగొని భారీ మెజారిటీతో గెలుపొందుతామని ధీమా వ్యక్తం చేశారు. జడ్పీటీసీ అభ్యర్థి శైలజ సుబ్బారాయుడు సైతం ఘనవిజయం సాధిస్తారని సుధాకర్ గౌడ్ పేర్కొన్నారు. మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్ గౌడ్, బొమ్మన రమాకాంత్ రెడ్డి, బలరాం గౌడ్‌తో పాటు మండలంలోని టీడీపీ సీనియర్ నాయకులు, పార్టీ పెద్దలు తమకు అండగా నిలిచి, ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పార్టీ శ్రేణులంతా ఐక్యంగా పనిచేస్తే ఈ ఎన్నికల్లో విజయం సాధించడం ఖాయమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.



వైద్యం కోసం ఆస్తులు అమ్ముకోవాల్సిందేనా? 'మిస్సింగ్ మిడిల్' వెనుక అసలు కథ ఇదే



భారతదేశంలో మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చులు భారంగా మారుతున్నాయి. నీతి ఆయోగ్ 2021 నివేదిక ప్రకారం, అప్పట్లో జనాభాలో కనీసం 30 శాతం మంది, అంటే సుమారు 40 కోట్ల మందికి ఆరోగ్య ఖర్చుల నుంచి ఆర్థిక రక్షణ లేదని అంచనా వేసింది. ప్రభుత్వ ఆరోగ్య పథకాలు, ప్రైవేట్ హెల్త్ ఇన్సూరెన్స్ మధ్య మిగిలిపోయిన ఈ వర్గాన్ని 'మిస్సింగ్ మిడిల్' అంటారు. ఆసుపత్రి బిల్లులు, మందుల ఖర్చులు కుటుంబాల పొదుపుపై ఎలాంటి ప్రభావం చూపుతున్నాయో తెలుసుకుందాం. ఒక మోస్తరు వ్యాపారం చేసుకునే సగటు మధ్యతరగతి వ్యక్తి తీవ్రమైన ఆరోగ్య సమస్యతో ఆసుపత్రిలో చేరాడు. ప్రభుత్వం ఉచితంగా అందించే ఆయుష్మాన్ భారత్ వంటి ఆరోగ్య పథకాలకు అర్హత పొందేంత పేదవాడు కాడు సరే సరి.. పోనీ కార్పొరేట్ హాస్పిటళ్లలో ప్రైవేట్ హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియంలు చెల్లించేంత ధనికుడూ కాడు. ఆసుపత్రి బిల్లు చేతికి రాగానే అప్పులు చేసి చెల్లించడం తప్ప అతడికి మరో దారి లేదు. నీతి ఆయోగ్, నేషనల్ హెల్త్ అకౌంట్స్ నివేదికల ఆధారంగా భారతీయ కుటుంబాలు ఎదుర్కొంటున్న ఈ "అవుట్ ఆఫ్ పాకెట్" (ూబ్-శీట-ూశీఎఎవ్) వైద్య ఖర్చులపై ప్రత్యేక విశ్లేషణ:

'మిస్సింగ్ మిడిల్' (The Missing Middle) అంటే ఏమిటి?

నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం.. భారతదేశ జనాభాలో దాదాపు 30 శాతం మంది (సుమారు 40 కోట్ల మంది పౌరులు) ఎటువంటి ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఆరోగ్య రక్షణ లేకుండా జీవిస్తున్నారు. వీరిని ప్రభుత్వం "మిస్సింగ్ మిడిల్" వర్గంగా పేర్కొంది.

ఎందుకు ఈ పరిస్థితి?

వీరు పేదరికం దిగువన లేకపోవడం వల్ల ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలకు అర్హులు కారు. అలాగని ప్రైవేట్ బీమా ప్రీమియంలు కట్టేంత ఆర్థిక స్థోమతా వీరికి ఉండదు. దీంతో ఏదైనా జబ్బు చేస్తే తమ సొంత జేబుల్లో నుంచే (ూబ్-శీటూశీఎఎవ్) బిల్లులు కట్టాల్సి వస్తోంది.

జేబులు గుల్ల కావడానికి 3 ప్రధాన కారణాలు:

ప్రభుత్వ బీమా వర్తించకపోవడం:

గత దశాబ్దంలో ప్రభుత్వాలు ఆరోగ్య బీమాను విస్తరించినప్పటికీ, అవి కేవలం అత్యంత పేద కుటుంబాలను మాత్రమే లక్ష్యంగా చేసుకున్నాయి. దీంతో మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి వర్గాలు పూర్తిగా ఈ పథకాల పరిధికి వెలుపలే మిగిలిపోయాయి.

ప్రభుత్వ వర్సెస్ ప్రైవేట్ ఆసుపత్రులు:

ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం ఉచితంగానే లభించినప్పటికీ.. రద్దీ, సిబ్బంది కొరత, సుదీర్ఘ నిరీక్షణ కాలం ప్రధాన అవరోధాలుగా మారాయి. ఆపద సమయంలో ప్రాణాలు కాపాడుకోవడానికి అత్యవసర పరిస్థితుల్లో సగటు కుటుంబాలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించక తప్పడం లేదు. అక్కడ మార్కెట్ రేట్ల ప్రకారం అత్యధిక రుసుములు చెల్లించాల్సి వస్తోంది.

మందుల ఖర్చులు (జశీర్ శీట వీవఎఅఎఅవం):

ఆసుపత్రిలో చేరడం ఒకెత్తయితే, డాక్టర్లు రాసే మందుల ఖర్చులే (వీవఎఅఎఅవం) భారత్‌లో రోగుల జేబులు ఖాళీ కావడానికి అత్యంత పెద్ద కారణమని గణాంకాలు చెప్తున్నాయి. దీర్ఘకాలిక వ్యాధులకు మందుల ఖర్చులు నిరంతరం భారంగా మారుతున్నాయి. భారతదేశంలో ఓవరాల్‌గా స్వయంగా పెట్టే వైద్య ఖర్చుల శాతం తగ్గినట్లు లెక్కలు చెప్తున్నప్పటికీ.. జాతీయ సగటు ఆధారంగా చూసే పురోగతి వెనుక ఈ 40 కోట్ల మంది పౌరుల ఆవేదన కనిపించకుండా పోతోంది. వచ్చేసారి దేశంలో ఆరోగ్య రక్షణ మెరుగైందని ఎవరైనా చెప్పినప్పుడు ఆలోచించాల్సిన ప్రశ్న ఒక్కటే: ప్రభుత్వ పథకాలు, ప్రైవేట్ ఇన్సూరెన్సుల మధ్య నలిగిపోతున్న ఆ 40 కోట్ల 'మిస్సింగ్ మిడిల్' జనాభాకు నిజమైన ఆర్థిక రక్షణ లభించేది ఎప్పుడు?

గుడ్‌న్యూస్! టైప్-1 డయాబెటిస్‌ను జయించి సాధారణ జీవితాన్ని గడుపుతున్న 14 ఏళ్ల బాలుడు



వరంగల్‌కు చెందిన 14 ఏళ్ల బాలుడు టైప్-1 డయాబెటిస్‌తో బాధపడుతున్నప్పటికీ, సికింద్రాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రి వైద్యుల ఆధ్వర్యంలో ఒక అత్యాధునిక సాంకేతికత ద్వారా సాధారణ జీవితాన్ని గడుపుతున్నాడు. ఈ సాంకేతికత ద్వారా ఇన్సులిన్ పంపిణీ ఆటోమేటిక్‌గా నియంత్రించబడుతుంది. దీంతో బాలుడు ఎలాంటి ఇబ్బంది లేకుండా పాఠశాల కార్యకలాపాలు, ఆటపాటలు, కుటుంబ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొంటూ, తన దైనందిన జీవితాన్ని ఎంతో ఆత్మవిశ్వాసంతో గడుపుతున్నాడని వైద్యులు తెలిపారు. ఎప్రస్తుత ఆధునిక కాలంలో వైద్యరంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులు ఎంతోమంది ప్రాణాలను, జీవితాలను కాపాడుతున్నాయి. ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారికి ఈ కొత్త టెక్నాలజీలు సరికొత్త ఆశలను అందిస్తున్నాయి. తాజాగా, వరంగల్‌కు చెందిన 14 ఏళ్ల బాలుడు టైప్-1 డయాబెటిస్ సమస్యను అధిగమించి, ఎంతో సాధారణమైన, ఉత్సాహభరితమైన జీవితాన్ని గడుపుతున్న వైనం వైద్యరంగంలో చర్చనీయాంశమైంది. సికింద్రాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రి వైద్యుల కృషితో ఈ అద్భుతం సాధ్యమైంది. సాధారణంగా టైప్-1 డయాబెటిస్ ఉన్న చిన్నారులు ప్రతీరోజూ కఠినమైన ఇన్సులిన్ ఇంజెక్షన్ల షెడ్యూల్‌ను పాటించాల్సి ఉంటుంది. అంతేకాకుండా, రాత్రి సమయంలో రక్తంలో చక్కెర స్థాయిలు ప్రమాదకరంగా పడిపోవడం వంటి సమస్యలు ఎల్లప్పుడూ ఆందోళన కలిగిస్తుంటాయి. ఈ బాలుడు కూడా పాఠశాల చదువులు, క్రీడలు, సామాజిక కార్యకలాపాలను నిర్వహించడంలో ఇలాంటి అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నాడు. ఇన్సులిన్ వేళల గురించి నిరంతరం ఆలోచించాల్సి రావడం వల్ల అతని సాధారణ దైనందిన జీవితానికి కొంత ఆటంకం కలిగింది. ఈ సమస్యను పరిష్కరించేందుకు పీడియాట్రిక్ ఎండోక్రినాలజిస్ట్ డాక్టర్ కిషోర్ బాస్కె ఆధ్వర్యంలోని వైద్య నిపుణుల బృందం అత్యాధునిక మెడ్‌ట్రానిక్ మినీమెడ్ 780జీ హైబ్రిడ్ క్లోజ్డ్-లూప్ ఇన్సులిన్ పంప్ వ్యవస్థను ఉపయోగించింది. దీనికి గార్డియన్ 4 నిరంతర గ్లూకోజ్ మానిటరింగ్ సెన్సార్‌ను అనుసంధానించారు. ఈ పరికరం శరీరంలో రక్తంలోని గ్లూకోజ్ స్థాయిలను నిరంతరం పర్యవేక్షిస్తుంది. అంతేకాకుండా, సెన్సార్ అందించే రీడింగ్‌లు, ప్రత్యేక అల్గారిథమ్ ఆధారంగా ఇన్సులిన్ అందజేతను ఆటోమేటిక్‌గా సర్దుబాటు చేస్తుంది.

వీడియో ఇక్కడ చూడండి..

ఈ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కారణంగా బాలుడికి రోజూ నిర్దిష్ట సమయాల్లో ఇన్సులిన్ ఇంజెక్షన్లు తీసుకోవాల్సిన అవసరం చాలా వరకు తగ్గింది. రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు అదుపులో ఉండటంతో, అతను ఇప్పుడు ఎలాంటి భయం లేదా ఆందోళన లేకుండా పాఠశాల కార్యకలాపాలు, ఆటలు, కుటుంబ వేడుకల్లో చురుగ్గా పాల్గొంటున్నాడు. ఈ టెక్నాలజీ తనలో ఎంతో ఆత్మవిశ్వాసాన్ని, స్వయంప్రతిపత్తిని పెంచిందని బాలుడు మరియు అతని తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ విజయవంతమైన చికిత్స టైప్-1 డయాబెటిస్‌తో బాధపడుతున్న ఇతర చిన్నారులకు, వారి కుటుంబాలకు ఒక రోగ నివారణ భరోసాని ఇస్తుందని, వైద్య రంగంలో ఇదొక మైలురాయి అని వైద్యులు తెలిపారు.

దశమి వేడుకల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

సీఐ వెంకటరామి రెడ్డి

ఎస్సై నాగార్జున



ప్యాపిలి అక్టోబర్ 19 (సీమ కిరణం న్యూస్) : చీదశమి పండుగ సందర్భంగా ప్యాపిలి పట్టణంలో ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లు, బొలెరోలు, ద్విచక్ర వాహనాలతో ఊరేగింపులు నిర్వహించడం నిషేధించినట్లు పోలీసులు సూచించారు. మైనర్లు వాహనాలు నడపరాదని, సైలెన్సర్లు తొలగించి అధిక శబ్దంతో వాహనాలు నడపకూడదని హెచ్చరించారు. ప్రజలు సంప్రదాయబద్ధంగా జమ్మి చెట్టు వద్ద వేడుకలు నిర్వహించుకోవచ్చని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

నాటుసారా తయారీపై ఎక్సైజ్ ఉక్కుపాదం

సీతమ్మ తండా కొండ ప్రాంతంలో 150 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం



ప్యాపిలి అక్టోబర్ 19 (సీమ కిరణం న్యూస్) : నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఎస్. రవికుమార్ ఆదేశాల మేరకు సీతమ్మ తండా కొండ ప్రాంతాల్లో ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నాటుసారా తయారీకి ఉపయోగించే 150 లీటర్ల ఊటను ధ్వంసం చేశారు. ప్యాపిలి మండలంలో నాటుసారా తయారీ, విక్రయాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు డోన్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ జప్రుల్లా తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సై పి. దౌలత్ ఖాన్, సిబ్బంది సుధాకర్ రెడ్డి, ఉమాకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిషాసుర మర్దిని అలంకారంలో శ్రీ వాసవి మాత



ప్యాపిలి అక్టోబర్ 19 (సీమ కిరణం న్యూస్) : దసరా నవరాత్రుల సందర్భంగా ప్యాపిలి పట్టణంలోని అమ్మవారి శాలలో తొమ్మిదవ రోజు శ్రీ మహిషాసుర మర్దిని అలంకారంలో శ్రీ వాసవి మాత భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు ఆసక్తిగా తరలివచ్చారు. ప్రత్యేక అలంకరణలో అమ్మవారు భక్తులను ఆకట్టుకున్నారు.

జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన మంత్రి టీజీ భరత్



కర్నూలు ప్రతినిధి, అక్టోబర్ 19 (సీమకిరణం న్యూస్): విజయానికి, ధర్మానికి ప్రతీకగా నిలిచే విజయదశమి పర్వదినాన్ని జిల్లా ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా ప్రజలకు ఆయన దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మంత్రి ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో ఆనందం, శాంతి, సౌభాగ్యం నిండాలని కోరుకున్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ ప్రతి ఒక్కరిలో నూతనోత్సాహాన్ని, సానుకూల ఆలోచనలను నింపాలని పేర్కొన్నారు. పండుగ స్ఫూర్తితో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని, జిల్లా ప్రజలందరికీ శుభం కలగాలని మంత్రి టీజీ భరత్ ఒక ప్రకటనలో తెలిపారు.

చియా సీడ్స్ VS సబ్జా సీడ్స్.. వీటిలో ఏది బెస్ట్.. 100% ఎవ్వరికీ ఇది తెలియదు..

చియా సీడ్స్, సబ్జా సీడ్స్ రెండూ పోషకాలు కలిగిన గింజలే అయినప్పటికీ, వాటిలో ఫైబర్, ప్రోటీన్, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాల పరిమాణంలో తేడాలు ఉంటాయి. చియా గింజల్లో ఒమేగా-3 అధికంగా ఉండగా, సబ్జా గింజలను కూడా ఆహారంలో భాగంగా తీసుకోవచ్చు. ఈ రెండు గింజలను నీటిలో నానబెట్టి తీసుకోవడం ద్వారా వాటి వినియోగం సులభమవుతుంది. అయితే పోషక విలువలు గింజల రకం, పరిమాణాన్ని బట్టి మారవచ్చు. మీ అవసరాలకు అనుగుణంగా సరైన ఎంపిక చేసుకోవడానికి వాటి పోషక ప్రయోజనాలు, వినియోగ విధానాలను తెలుసుకోండి. ఆరోగ్య స్పృహ పెరిగిన ఈ కాలంలో, అనేక పోషక విలువలున్న ఆహార పదార్థాలు ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. అలాంటి వాటిలో చియా సీడ్స్, సబ్జా సీడ్స్ ప్రధానమైనవి.. ఈ రెండు గింజలు కూడా తమ ప్రత్యేకమైన ఆరోగ్య ప్రయోజనాలతో పేరుగాంచాయి. అయితే, వీటిలో ఏది ఎక్కువ ప్రయోజనకరమైనది అనే సందేహం చాలా మందిలో ఉంటుంది. అయితే.. వేటికవే ప్రత్యేకతను కలిగి ఉన్నాయి.. ఆరోగ్య నిపుణుల ప్రకారం.. చియా సీడ్స్ -- సబ్జా సీడ్స్.. ఈ రెండు గింజల పోషక విలువలను, వాటి మధ్య ఉన్న తేడాలను స్పష్టంగా తెలుసుకుందాం..

సులభంగా జీర్ణమయ్యే పోషకాలు

సాధారణంగా, గింజలు కొద్దిగా గట్టిగా ఉంటాయి.. వాటిని నమలడం, తినడం కొందరికి అసౌకర్యంగా అనిపించవచ్చు. అయితే, చియా సీడ్స్, సబ్జా సీడ్స్ విషయంలో ఇది భిన్నం.. ఈ రెండు రకాల గింజలను పావుగంట నుండి ఇరవై నిమిషాల ముందు నీటిలో నానబెట్టినట్లయితే, అవి నీటిని పీల్చుకొని ఉబ్బి, మెత్తగా తయారవుతాయి. అప్పుడు వాటిని నమలాల్సిన అవసరం లేకుండానే సులభంగా మింగవచ్చు.. తాగవచ్చు. ఈ మెత్తబడిన గింజలు తేలికగా జీర్ణం అవుతాయి.. తద్వారా శరీరానికి పోషకాలు త్వరగా అందుతాయి.

పోషక విలువల్లో సారూప్యతలు, భేదాలు..

నిపుణుల ప్రకారం.. బలం, సాధారణ ప్రోటీన్, ఇతర పోషకాలు, కాల్షియం, ఫాస్ఫరస్ వంటి ఖనిజాలు ఈ రెండు గింజల్లోనూ దాదాపు సమానంగానే ఉంటాయి. ఈ పోషకాల పరంగా చూస్తే, రెండూ మంచివే అని చెప్పవచ్చు. అయితే, కొన్ని కీలకమైన పోషకాల విషయంలో చియా సీడ్స్ సబ్జా సీడ్స్ కంటే మెరుగ్గా ఉన్నాయని పేర్కొంటున్నారు.

ఫైబర్ (పీచు పదార్థం):

ఆరోగ్యానికి అత్యంత ముఖ్యమైన ఫైబర్ విషయంలో చియా సీడ్స్ సబ్జా సీడ్స్ కంటే ముందున్నాయి. సబ్జా గింజల్లో దాదాపు 22-23% ఫైబర్ ఉంటుంది. అదే చియా సీడ్స్ లో అయితే, ఏకంగా 34% ఫైబర్ ఉంటుంది. జీర్ణవ్యవస్థ పనితీరుకు, మలబద్ధకం నివారణకు, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి ఫైబర్ చాలా అవసరం. అధిక ఫైబర్ ఉండటం వల్ల చియా సీడ్స్ ఈ ప్రయోజనాలను మరింత సమర్థవంతంగా అందిస్తాయి.

ప్రోటీన్ (మాంసకృత్తులు):

కండరాల నిర్మాణానికి, కణజాలాల మరమ్మత్తుకు, ఎంజైముల ఉత్పత్తికి ప్రోటీన్ తప్పనిసరి. ప్రోటీన్ విషయంలో కూడా చియా సీడ్స్ ఉత్తమమైనవిగా నిలుస్తాయి. సబ్జా గింజల్లో 10 గ్రాముల ప్రోటీన్ ఉంటే, చియా సీడ్స్ లో 16 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. క్రీడాకారులు, వ్యాయామం చేసేవారు, అలాగే సాధారణ ప్రజలకు కూడా అధిక ప్రోటీన్ కలిగిన ఆహారం ఎంతో మేలు చేస్తుంది.

కనువిందు చేస్తున్న బ్రహ్మ కమలం
పుష్పాలు పండగ సమయంలోనే వికసిస్తున్న పువ్వులు



బ్రహ్మ కమలం పుష్పం హిందూ ప్రాముఖ్యతను కలిగి ఉండటంతో పాటుగా కోరికలు తీర్చే శక్తి ఉందని నమ్ముతారు. అంతటి ప్రాముఖ్యత కలిగిన బ్రహ్మ కమలం పుష్పాలు తల్లంపాడు గ్రామంలో ఓ ఇంట్లో వికసించాయి. ఖమ్మం జిల్లా రూరల్ మండలం తల్లంపాడు లో బ్రహ్మ కమలాలు వికసించాయి. గ్రామానికి చెందిన కొండమీది సత్యనారాయణ ఇంట్లో ఉన్న బ్రహ్మ కమలం చెట్టు ఒకేసారి వందకు పైగా పువ్వులు పూసింది. అద్భుతమైన వాసనతో ఉండే బ్రహ్మ కమలం అర్ధరాత్రి సమయంలో వికసించి కేవలం కొన్ని గంటలు మాత్రమే ఉండి వాడిపోతాయి. బ్రహ్మ కమలాలు గత నాలుగేళ్లుగా సత్యనారాయణ ఇంట్లో పూస్తున్నాయి.ప్రతీ సారి కేవలం ఒక ఐదు నుండి పది లోపు పూసే పువ్వులు ఈసారి మాత్రం ఏకంగా వందకు పైగా పూలు పూయడం ఆశ్చర్యాన్ని కలిగించిందని చెపుతున్నారు. గత రెండు సంవత్సరాల నుంచి ఈ పూలు ఏదో ఒక పండుగ సందర్భంగానే పూయడం గమనార్హం. ఈసారి దేవీ నవరాత్రుల సందర్భంగా పెద్ద సంఖ్యలో పువ్వులు పూయడం తో సత్యనారాయణ కుటుంబ సబ్యులతో పాటు గ్రామస్తులు కూడా ఆశ్చర్యంగా చూస్తున్నారు.

తినాలన్నా పడుకోవాలన్నా భయమైతుంది భయ్యా





ప్రాణాపాయ ఘటనలో ఢిల్లీలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో 23 ఏళ్ల యువకుడి కడుపులో నుంచి బొద్దింకను విజయవంతంగా తొలగించారు. రోగి చిన్న ప్రేగులలో 3 సెంటీమీటర్ల కొలత గల బొద్దింక సజీవంగా ఉన్నట్లు వైద్యులు కన్నుగొన్నారు. వసంత్ కుంజ్‌లోని ఫోర్టిస్ హాస్పిటల్‌లోని గ్యాస్ట్రోఎంటరాలజీ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ శుభం వాత్స్య నేతృత్వంలోని వైద్యుల బృందం10 నిమిషాల ఎండోస్కోపిక్ ప్రక్రియ ద్వారా బొద్దింకను తొలగించింది.రోగి గత 2-3 రోజులుగా కడుపు నొప్పి ఆహారాన్ని జీర్ణం కావడంతో ఆసుపత్రిలో చేరాడు. డాక్టర్ వత్స్య అతని బృందం ఎగువ జీర్ణశయాంతర (%+×%) ఎండోస్కోపీని సిఫార్సు చేసింది. ఇది నొప్పి అజీర్ణం కారణాన్ని గుర్తించడానికి ఎగువ %+×% ట్రాక్ట్‌ను పరిశీలించడానికి ఉపయోగించే ప్రక్రియ. పరీక్ష సమయంలో రోగి చిన్న ప్రేగులలో సజీవ బొద్దింక ఉన్నట్లు పరీక్షల్లో తేలింది. వైద్య బృందం ఎండోస్కోపిక్ ప్రక్రియ ద్వారా బొద్దింకను త్వరగా తొలగించింది. ఇందులో రెండు ఛానెల్‌లతో కూడిన ఎండోస్కోప్‌ని ఉపయోగించారు.ఈ సందర్భంగా డాక్టర్ శుభం వాత్సయ్య మాట్లాడుతూ.. "చిన్నపేగులో బొద్దింక ఉండడం రోగి ప్రాణానికి ప్రమాదకరం, కాబట్టి మేము దానిని తొలగించడానికి వెంటనే ఎండోస్కోపీతో చేశాం. రోగి తినే సమయంలో బొద్దింకను మింగి ఉండవచ్చు లేదా అతను నిద్రిస్తున్నప్పుడు కీటకం అతని నోటిలోకి ప్రవేశించి ఉండవచ్చు, బొద్దింకను సకాలంలో తొలగించకపోతే, అది తీవ్రమైన ప్రాణాంతకమైన అంటు రుగ్మతలకు దారితీయవచ్చు' అని తెలిపారు.

హెల్త్ బిట్స్ బీపీకి మంచి పండ్లు



అధిక రక్తపోటు ఉన్నవాళ్లు ఆపిల్, అరటిపండ్లు తింటే మంచిదట. 'ఫ్రాంటియర్స్ ఇన్ న్యూట్రిషన్' అనే జర్నల్‌లో ప్రచురితమైన ఓ అధ్యయనం ఈ విషయం వెల్లడించింది. వారంలో మూడు నుంచి ఆరుసార్లు ఆపిల్ గానీ లేదంటే అరటిపండ్లుగానీ తిన్నవారు అన్ని రకాలైన కారణాల వల్ల మరణించే ముప్పు 40 శాతం వరకు తక్కువగా ఉందట. అయితే దీనికి కారణం ఏంటనేది మాత్రం పరిశోధకులు ఇదమిత్థంగా తేల్చలేదు. కాకపోతే అరటిపండ్లలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తపోటును తగ్గించడంలో దోహదపడుతుంది. కాగా పియర్స్, ద్రాక్ష, అనాస పండ్ల నుంచి ఇలాంటి ప్రయోజనాలు దక్కవట.ఇప్పుడు ఎక్కువసేపు టీవీలు, స్మార్ట్‌ఫోన్లలో వీడియోలు చూసేవాళ్లే కనిపిస్తున్నారు. అయితే రోజుకు అయిదు గంటలకంటే ఎక్కువ వీడియోలు చూసేవాళ్లలో%౫% రాత్రిళ్లు తరచుగా మూత్రానికి వెళ్లాల్సి వచ్చే నాక్టూరియా అనే సమస్య తలెత్తుతుందట. ఇది రాత్రి నిద్రకు ఆటంకం కలిగించడమే కాకుండా అధిక రక్తపోటు, గుండె కవాటాల వ్యాధుల ముప్పును పెంచుతుందట. టీవీలు, వీడియోలు చూడటానికి నాక్టూరియాకు మధ్య సంబంధం ఏంటనేది తెలియదు. ఎక్కువసేపు తెరలకు అతుక్కుపోయి కూర్చోవడం టైప్ 2 డయాబెటిస్ ముప్పును పెంచుతుంది. నాక్టూరియా ముప్పు కారకాల్లో టైప్ 2 డయాబెటిస్ ఒకటి కావడం గమనార్హం. అంతేకాకుండా వీడియోలు చూస్తూ నీళ్లు, ఇతర పానీయాలు తీసుకుంటూ ఉంటారు. ఇది కూడా తరచుగా మూత్రానికి దారితీస్తుందని పరిశోధకులు వెల్లడించారు. ఈ అధ్యయనం 'న్యూరోయూరాలజీ అండ్ యూరోడైనమిక్స్'లో ప్రచురితమైంది. స్క్రీనింగ్ టైం తగ్గించుకోవాలి మరి!

రుణమాఫీకి రాంరాం వేలాది మంది రైతులకు మొండి 'చేయి'

గ్రీవెన్స్ సెల్‌లో ఫిర్యాదు చేసినా.. పట్టించుకోని సర్కారు

రుణమాఫీ పథకం కథ ముగిసినట్టేనా.. రుణమాఫీ ఇక కానట్టేనా.. అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా 3,642 మంది రైతులకు మాత్రమే రుణమాఫీ వర్తింపు కావడంతో పెదవి విరుస్తున్నారు. రుణమాఫీ పొందని రైతుల వివరాలను వ్యవసాయశాఖ అధికారులు సేకరించి ప్రభుత్వానికి నివేదికలు సమర్పించినప్పటికీ ఇప్పటి వరకు వేలాది మందికి రుణమాఫీ కాలేదని అన్నదాతలు ఆరోపిస్తున్నారు.రుణమాఫీ పొందని వారు ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్‌లో నేరుగా దరఖాస్తులు చేసుకున్నా ఫలి తం లేకుండా పోయింది. రైతులందరికీ రుణమాఫీ చేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీని నెరవేర్చాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. సాంకేతిక కారణాలు చూపిస్తూ.. రుణమాఫీ చేయరా అంటూ ప్రశ్నిస్తున్నారు. రుణమాఫీపై ఆశలు వదులుకుంటున్నారు.

3,642 మందికే రుణమాఫీ..

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో రుణమాఫీ పొందే రైతులు 26 వేల పైచిలుకు ఉంటే రుణమాఫీ అయింది మాత్రం 3,642 మందికే. రుణమాఫీ పొందని రైతుల వివరాలను సహకార సంఘాల్లో సేకరించి నివేదికలను ప్రభుత్వానికి పంపించగా, ఇప్పటి వరకు రుణమాఫీకి సంబంధించిన సమాచారం రాలేదని రైతులు పేర్కొంటున్నారు. రుణమాఫీపై సహకార సంఘాల చుట్టూ తిరిగినా.. అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని ఆరోపిస్తున్నారు.అసలు రుణమాఫీ చేస్తారా లేదా అనే విషయమై ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా అన్నదాతలందరికీ రుణమాఫీ చేసి న్యాయం చేయాలని కోరుతున్నారు. రైతులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరిస్తున్నారు. మరోవైపు అన్ని రకాల ధాన్యానికి బోనస్ ఇస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడేమో సన్న ధాన్యానికి మాత్రమే బోనస్ ఇస్తామని చెప్పడం మరోసారి రైతులను మోసం చేసినట్లే అవుతుందంటున్నారు

దసరా దొంగలు వస్తున్నారు
ఈ జాగ్రత్తలు తీసుకోవాలంటున్న పోలీసులు



పండగ అందులో దసరా వచ్చిందంటే చాలు ఎన్ని పనులున్నా పక్కనబెట్టి సొంతూరు వెళ్లాల్సిందే. దీంతో మూడు నుంచి వారం రోజుల పాటు ఇంటికి తాళమే..! అయితే.. ఇప్పుడు ఈ తాళాలు వేసి ఉన్న ఇండ్లను టార్గెట్‌గా చేసే ముఠాలు సిటీలోకి ఎంటర్ అయ్యాయి. ప్రతీ రోజూ ఉదయం, మధ్యాహ్నం సమయాల్లో రెక్కీలు నిర్వహించి తాళాలు వేసి ఉన్న ఇండ్లను గుర్తించటం, రాత్రిళ్లు ఆ ఇండ్లను లూటీ చేయటం ఈ ముఠాల పని.ప్రతి సంవత్సరం పండగ సెలవుల్లో అంతరాష్ట్ర ముఠాలు చోరీలు పోలీసులకు సవాల్ గా మారాయి. ట్రైన్ లో వచ్చి ఒక్క రోజులోనే చోరీకి పాల్పడి తిరిగి అదే ట్రైన్ ద్వారా వెళ్లిపోతున్న ఘటనలు గతంలో చాలానే జరిగాయి. దీంతో ఈసారి పోలీసులు అంతరాష్ట్ర ముఠాలపై ప్రత్యేక దృష్టి సారించారు. రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన ఫెషియల్ రికగ్నైజేషన్ టెక్నాలజీ ద్వారా అంతరాష్ట్ర ముఠాల కదలికలపై ఫోకస్ చేశారు. దసరా పండగ సెలవుల్లో ఇళ్లకు తాళం వేసి ఊళ్లకు వెళ్లేవారు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు.ఉదయం వేళ రద్దీని, పేపర్లు, ఖాళీ సంచులు, పూల మొక్కలు, తదితర వస్తువులను విక్రయించే వారిపై నిఘా పెట్టాలని కోరుతున్నారు.రాత్రివేళ అనుమానంగా కాలనీలో సంచరించేవారి గురించి పోలీసులకు సమాచారం అందించాలన్నారు.శివారు కాలనీలలో తాళం వేసిన ఇండ్లను అపరిచిత వ్యక్తులు ఉదయం వేళ వెతికినట్లు కనిపిస్తే అప్రమత్తం కావాలని కోరుతున్నారు.విలువైన వస్తువులను పక్కింటి వారికి ఇచ్చి నమ్మి మోసపోవద్దని చెప్తున్నారు.ఇరుగు పొరుగు వారిని తమ ఇంటిని కనిపెట్టి ఉండమని చెప్పి వెళ్లడం మంచిదని సూచిస్తున్నారు.వీలైనంత త్వరగా ప్రయాణం ముగించుకుని వచ్చేలా ప్లాన్ చేసుకోవాలని సూచిస్తున్నారు పోలీసులు.పక్కింటి వారిద్వారా ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవటం మంచిదని చెప్తున్నారు.ఇంట్లో కుటుంబసభ్యులు వెళ్లగా ఉన్న మహిళలు, వృద్దుల వద్దకు అపరిచితులు సమాచారం కావాలంటూ వస్తే, నమ్మవద్దని, ఏమరుపాటుగా ఉండవద్దని పోలీసులు హెచ్చరిస్తున్నారు.ఊరు వెళ్ళేటప్పుడు ఖరీదైన వస్తువులను ఇంట్లో పెట్టకపోవటమే మంచిదని చెప్తున్నారు. వాటిని బ్యాంక్ లాకర్‌లో పెట్టుకోవాలని సూచిస్తున్నారు.తాళం వేసి ఊరు వెళ్లే ముందు మీ సమీప పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వడం మంచిదని చెప్తున్నారు.ప్రత్యేకంగా చుట్టు పక్కల వారి ల్యాండ్‌ఫోన్, సెల్‌ఫోన్ నంబర్లు దగ్గర ఉంచుకోవాలని సూచిస్తున్నారు.ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వడలుచుకునేవారు సమీప పోలీస్ స్టేషన్లను సంప్రదించాలని పోలీసులు సూచిస్తున్నారు.

హార్ట్ బ్లాక్ అంటే ఏమిటో తెలుసా గుండెపోటు
రాకముందే అలర్టవ్వండి ఇలాంటి లక్షణాలు కనిపిస్తే



గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారిలో 95 శాతం మంది గుండెపోటుతో మరణిస్తున్నారు. వైద్యులు సాధారణంగా గుండెపోటును నిర్ధారించడానికి యాంజియోగ్రఫీని సిఫార్సు చేస్తారు. ఈ పరీక్ష తర్వాత, గుండెలో అడ్డుపడటం (హార్ట్ బ్లాక్) 70, 80 లేదా 90వ శాతంగా నివేదిస్తారు. గుండెలో అడ్డంకులు ఏర్పడితే గుండెపోటు వచ్చే ప్రమాదం కూడా ఎక్కువగా ఉంటుందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. దీనిని దశల వారిగా విభజిస్తారు. గుండెలోని రక్త నాళాల్లో రక్త ప్రసరణకు అడ్డంకులు ఏర్పడటం, రక్తనాళాలు పూడుకుపోవడం, రక్తాన్ని గుండె సరిగా సరఫరా చేయలేకపోవడం తదితర కారణాల వల్ల గుండెపోటు వస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.

గుండెలో అడ్డుపడటం అంటే ఏమిటి?

గుండెలో అడ్డుపడటాన్ని అథెరోస్క్లెరోసిస్ అని కూడా పిలుస్తారు. గుండె అడ్డుపడటం మొదటి దశ.. %-% ధమనులలో ఫలకం ఏర్పడటం.కొవ్వు, కొలెస్ట్రాల్, ఇతర పదార్థాలతో తయారైన ఈ ఫలకం ధమనులను తగ్గిస్తుంది. గుండెకు రక్త ప్రసరణను తగ్గించడంతోపాటు.. అడ్డంకిగా మారుతుంది.95శాతంగా పేర్కొంటే.. ప్రమాదంలో ఉన్నట్లు అర్థం. ఒక్కోసారి వైద్య అత్యవసర పరిస్థితి కూడా ఏర్పడవచ్చు..హృదయంలో 95 శాతం హార్ట్ బ్లాక్ అయినప్పుడు.. శరీరంలో కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. అవేంటో తెలుసుకోండి..

ఛాతీలో భారంగా అనిపించడం: గుండె ధమనులలో అడ్డుపడినప్పుడు, ఛాతీ బరువుగా అనిపిస్తుంది. ఇది ఛాతీ గట్టిగా ఉన్నట్లు అనిపిస్తుంది. ఇలా జరిగినప్పుడు చాలా మంది సాధారణం అని అనుకుంటారు. గుండె సక్రమంగా కొట్టుకోలేకపోవడంతో ఇలాంటి లక్షణాలు కనిపిస్తే సాధారణమైనది కాదని గ్రహించాలి.

ఛాతీ నొప్పి: గుండెపోటు విషయంలో, రోగులు తీవ్రమైన ఛాతీ నొప్పిని అనుభవిస్తారు. ఈ స్థితిలో శరీరంలో రక్తప్రసరణ సరిగా జరగదు. దీని వల్ల ఛాతీ నొప్పి వస్తుంది. అప్పుడు ఛాతీ గట్టిగా %-% బరువుగా మారుతుంది.శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది: గుండెపోటు వచ్చినప్పుడు, రోగి శరీరంలో ఆక్సిజన్ కొరత ఏర్పడుతుంది. శ్వాస తీసుకోవడం కష్టంగా మారితే, నిర్లక్ష్యం చేయకండి. వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

అలసట: గుండె ధమనులు మూసుకుపోయినప్పుడు.. ఒక వ్యక్తి ఎటువంటి కారణం లేకుండా అలసిపోతాడు. చాలా మైకము లేదా బలహీనంగా అనిపిస్తుంది. వాంతులు, వికారం వంటి ఫిర్యాదులు వస్తాయి.. ఇలాంటి సందర్భంగా అప్రమత్తంగా ఉండాలి..దంతాలు %-% దవడలలో నొప్పి: గుండెపోటు విషయంలో, రోగులకు ఛాతీలో నొప్పి రావడం సాధారణం. కానీ క్రమంగా ఈ నొప్పి దవడల వరకు చేరుతుంది. ఇదే జరిగితే, ఆలస్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించండి.మరిన్ని హెల్త్ వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి

ఇజ్రాయెల్ సరికొత్త ఆయుధం లేజర్ లైట్‌తో డ్రోన్ల కూల్చివేత

అధునాతన ఆయుధాలకు పేరొందిన ఇజ్రాయెల్ సరికొత్త రక్షణ వ్యవస్థను అభివృద్ధి చేసింది. డ్రోన్ల దాడులు జరుగుతున్న వేళ లేజర్ లైట్‌తో డ్రోన్లను కూల్చగలిగే లైట్ బీమ్ లేజర్ ఇంటర్‌సెప్షన్ వ్యవస్థను తయారుచేసింది. త్వరలో దీనిని వాషింగ్టన్ డీసీలో ప్రదర్శించనుంది. ఇప్పటికే ఇజ్రాయెల్ ట్రోఫీ అనే యాంటీ ట్యాంక్ రక్షణ వ్యవస్థను వినియోగిస్తున్నది. దీనికే ఈ కొత్త వ్యవస్థను సైతం జత చేయనున్నది. ఇప్పటికే ఈ కొత్త వ్యవస్థ సామర్థ్యాలను ఇజ్రాయెల్ పరీక్షించింది. డ్రోన్లను కూల్చేయడంలో ఇది సమర్థంగా పని చేస్తున్నట్టు తెలుస్తున్నది. రాకెట్లు, దీర్ఘశ్రేణి క్షిపణులపై మాత్రం ఇది పని చేయదు. హమాస్, హెజ్బొల్లా వంటి మిలిటెంట్ సంస్థలతో పాటు ఇరాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ కొత్త వ్యవస్థ ఇజ్రాయెల్‌కు కీలకంగా మారనున్నది.

ఇరాన్‌పై మా దాడి భయంకరంగా ఉంటుంది: ఇజ్రాయెల్ హమాస్ అధినేత నస్రల్లాను హతమార్చినందుకు ప్రతీకారంగా గతం వారం ఇజ్రాయెల్‌పై ఇరాన్ రాకెట్లు, క్షిపణుల వర్షం కురిపించింది. అయితే దీనికి బదులు తీర్చుకుంటామని ఇజ్రాయెల్ ప్రకటించినా ఇప్పటివరకు ఎలాంటి ప్రతి దాడి చేయలేదు. దీనిపై ఇజ్రాయెల్ రక్షణ శాఖ మంత్రి యోవ్ గాలెంట్ బుధవారం స్పందించారు. ఇరాన్‌పై తాము చేసే దాడి విధ్వంసకరంగా ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు. మా దాడితో ఇరాన్ గందరగోళంలో పడుతుంది. అసలేం జరిగిందో, ఎలా జరిగిందో వారికి అర్థం కాదని అన్నారు. కాగా, ఇరాన్ అణు కేంద్రాలు లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడి జరపవచ్చునని ప్రచారం జరుగుతున్నది.



సంపదకు సేవా పరిమళం



దేశ కీర్తిని యావత్ ప్రపంచానికి వ్యాప్తిచేసిన పారిశ్రామికవేత్త రతన్ టాటా దివికేగడం బాధాకరం. టాటా సన్స్ సంస్థ మాజీ చైర్మన్ రతన్ టాటా ఇకలేరనే విషయాన్ని దేశం జీర్ణించుకోలేకపోతున్నది. వ్యాపారవేత్తగా ఆయన ఎంతగా రాణించారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. సంపదలోనే కాదు, సమాజ సేవలోనూ ఆయన ఖ్యాతి గడించారు. ఆయన జీవితం యువతకు ఆదర్శం. విలువలపై వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించిన ఏకైక పారిశ్రామికవేత్తగా రతన్ టాటా చరిత్రలో తనకంటూ ఒక పేజీని లిఖించుకున్నారు.అతిపెద్ద వ్యాపార సామ్రాజ్యాన్ని స్థాపించిన రతన్ టాటా.. టాటా కుటుంబానికి సాంకేతికంగా మాత్రమే వారసుడు. రతన్ టాటా తండ్రి నావల్ టాటా సూరత్‌లో దిగువ, మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. నాలుగేండ్ల వయసులోనే నావల్ తండ్రి చనిపోగా, కుటుంబాన్ని పోషించలేక అతని తల్లి అనాథాశ్రమంలో చేర్చింది. నావల్ టాటాను రతన్ జంషెడ్జీ టాటా దత్తత తీసుకున్నారు. అలా నావల్ కాస్త నావల్ టాటాగా మారారు. నావల్ టాటా– సోను దంపతులకు 1937, డిసెంబర్ 28న రతన్ టాటా జన్మించారు. తన పదేండ్ల వయసులో తల్లిదండ్రులు విడాకులు తీసుకున్నారు. దీంతో నాయనమ్మ నవాజ్ భాయి సంరక్షణలో రతన్ టాటా, అతని సోదరుడు జిమ్మి పెరిగారు. మామూలుగా అయితే రతన్ జీవితంలో కష్టాల్లేవనుకుంటాం, అతను గోల్డెన్ స్పూన్‌తో పెరిగాడనుకుంటాం. కానీ, రతన్ తన జీవితంలో ఎన్నో ఆటుపోట్లను చవిచూశారు. తను ఆర్కిటెక్ట్ అవుదామనుకుంటే తండ్రి ఇంజినీరింగ్ చేయమన్నాడు, తను అమెరికాలో విద్యాభ్యాసం చేయాలనుకుంటే తండ్రి ఇంగ్లాండ్‌లో చదువుకోమన్నాడు. చివరికి రతన్ తన తాత (జంషెడ్జీ టాటా)ను ఒప్పించి అమెరికాలోని కార్నెగీ వర్సిటీలో చదువుకున్నారు.రతన్ టాటా 1991లో టాటా గ్రూప్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఎప్పుడూ దేశానికే తొలి ప్రాధాన్యం ఇచ్చారు. తను బాధ్యతలు స్వీకరించే సమయానికి టాటా కంపెనీ రెవెన్యూ రూ.10 వేల కోట్లుగా ఉన్నది. ఆ తర్వాత రతన్ టాటా అంతర్జాతీయస్థాయిలో కంపెనీని విస్తరించారు. కంపెనీ బ్రాండ్ వాల్యూను కొనసాగిస్తూ ఆయన చేపట్టిన సంస్కరణలతో పదవి నుంచి దిగిపోయేసరికి ఏకంగా కంపెనీ రెవెన్యూ రూ.లక్ష కోట్లకు చేరింది. అంబానీ, అదానీల మాదిరి టాటా టాప్ టెన్‌లో ఎందుకు లేరంటే, దానికి కారణం ఆయన సంపదలో 60 శాతం ఎప్పుడూ దాన ధర్మాలకు ఖర్చు చేస్తుంటారు. టాటా ఇండికా వచ్చిన కొత్తలో కంపెనీ నష్టాల్లో ఉండగా, అమెరికాకు చెందిన ఫోర్డ్ మోటార్స్‌కు అమ్ముతామనుకుంటే వాళ్లు ఎగతాళిగా మాట్లాడినట్టు వార్తలు వచ్చాయి. ఆ తర్వాత అదే ఫోర్డ్ మోటార్స్ నష్టాల్లో ఉండగా వాళ్ల జాగ్వార్, లాండ్ రోవర్‌ని కొని ఫోర్డ్ మోటార్స్‌కు సహాయం చేశారు. గ్లోబల్ ఎన్‌సీఏపీ క్రాష్ టెస్ట్‌లో ఇండియాలో మొట్టమొదట 5/5 రేటింగ్ సాధించిన కార్ (నెక్సాన్) టాటా కంపెనీదే. ఈ కార్ సృష్టికర్త రతన్ టాటానే. ఇండియాలో రిలయెన్స్ తర్వాత రూ.100 బిలియన్లు సాధించిన సంస్థ కూడా టాటానే. ఇలాంటి విజయాలెన్నో రతన్ టాటా జీవితంలో ఉన్నాయి.రతన్ టాటాకు కుక్కలంటే మక్కువ. 2018లో ఆయనను బ్రిటన్ రాజు 'లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్' అవార్డు ఇచ్చేందుకు బకింగ్ హామ్ ప్యాలెస్‌కు ఆహ్వానించారు. అయితే తన పెంపుడు కుక్క అనారోగ్యానికి గురికావడంతో రతన్ టాటా ఆ అవార్డు కార్యక్రమానికి వెళ్లలేదు. అది తెలుసుకున్న బ్రిటన్ రాజు ఒక ఇంటర్వ్యూలో రతన్ టాటాను అభినందించడం గర్వకారణం. ఉప్పు నుంచి ఉక్కు వరకు టాటా ప్రవేశించని రంగమే లేదు. ఏ రంగ వ్యాపారమైనా నాణ్యత, నమ్మకమే తన లక్ష్యం. అంచెలంచెలుగా ఎదిగిన రతన్ టాటా కృషి అనితరసాధ్యమైనది. నిత్య మార్గదర్శకుడిగా, మానవతావాదిగా పేరు గడించిన ఆయన ప్రపంచంలోనే దిగ్గజ వ్యాపారవేత్తల్లో ఒకరిగా ఎదిగారు. ఆయన నేతృత్వంలో టాటా గ్రూప్ తనదైన ముద్ర వేసుకున్నది. లాభాల కంటే చిత్తశుద్ధికే రతన్ టాటా ప్రాధాన్యం ఇస్తారు. అదే ఆయనకు అపార గౌరవాన్ని తెచ్చిపెట్టింది. టాటా తీసుకునే నిర్ణయాలు స్వల్పకాలిక లాభాల కంటే, సమాజ హితం కోసం ఉండాలని భావిస్తారు. వ్యాపారాలను నిర్వహించడంలోనే కాదు, దాతృత్వంలోనూ ఆయన ఎప్పుడూ ముందుంటారు. ఆయన వ్యక్తిత్వం ఎంతోమందికి ఆదర్శప్రాయం. 2008లో ముంబైలోని తాజ్‌హోటల్‌పై ఉగ్రవాద దాడి జరిగినప్పుడు రతన్ టాటా చూపించిన ఉదారత ఎంతో గొప్పది. హోటల్ సిబ్బందితోపాటు బాధితులకు అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చి, మాట నిలుపుకున్నారు.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com